స్పోర్ట్స్ సూపర్‌వైజర్‌తో పోటీలు వద్దు

గోదావరిఖని, సెప్టెంబర్ 11: స్పోర్ట్స్ కోఆర్డినేటర్ లేకుండా సూపర్ వైజర్‌తో నిర్వహించే ఆటల పోటీలు వద్దని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆర్జీ-1 బ్రాంచీ పేర్కొంది. ఈనెల 12 నుంచి సింగరేణి వ్యాప్తంగా యాజమాన్యం ఆటల పోటీలు ఏర్పాటు చేయగా ఆర్జీ-1 ఏరియాలో గతంలో ఉన్న విధానాన్ని అమలు చేయకుండా స్పోర్ట్సు కో ఆర్డినేటర్‌ను నియమించకుండా, స్పోర్ట్సు సూపర్‌వైజర్‌తో పోటీలు నిర్వహించాలని యాజమాన్య వైఖరిని కార్మికులు వ్యతిరేఖించాలన్నారు. స్పోర్ట్సు కో ఆర్డినేటర్ లేకుండా స్పోర్ట్సు నిర్వహణను నిరసిస్తూ ఆర్జీ-1లోని అన్ని గనుల కమిటీ, సేఫ్టీ కమిటీ, డిపార్టుమెంటల్ కమిటీలను ఏఐటీయూసీ బహిష్కరిస్తుందన్నారు.

ఎస్‌జీఎఫ్ పోటీలు ప్రారంభం

జూలపల్లి, సెప్టెంబర్ 11 : జూలపల్లిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ మండలస్థాయి ఎంపిక పోటీలు బుధవారం నిర్వహించారు. ఎంఈవో కవిత జెండా ఊపి పోటీలు ప్రారంభించారు. తొలి రోజు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎంపిక చేసి డివిజన్‌స్థాయి పోటీలకు పంపిస్తామని పేర్కొన్నారు. ఇక్కడ జిల్లా యువజన క్రీడా సమాఖ్య అధికారి సురేశ్, హెచ్ఎం లక్ష్మణ్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

కమాన్‌పూర్, సెప్టెంబర్ 11: రొంపికుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం- వాటితో కలిగే దుష్పరిణామాలపై ఎస్ఐ కొట్టె ప్రసాద్ బుధవారం అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సమష్టి పోరాటాలు

రామగిరి, సెప్టెంబర్ 11: సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సమష్టి పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు పిలుపునిచ్చారు. ఆర్జీ-3 ఓసీపీ-2లో పిట్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సింగరేణికి ప్రైవేటీకరణ ముప్పు పొంచి ఉందన్నారు. కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, ఎద్దు కుమార్, అహ్మద్, వేణుగోపాల్, మహేష్, రాయమల్లు, మల్లికార్జున్, శ్రీనివాస్, మీనయ్య, కామేశ్వర్ రావు పాల్గొన్నారు.

గనిలో ఫ్రంట్ లైన్ సూపర్‌వైజర్ల పాత్ర కీలకం

రామగిరి, సెప్టెంబర్ 11: అడ్రియాల గనిలో ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్ల పాత్ర కీలకమని కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. అడ్రియాల లాంగ్‌వాల్ గనిలో సూపర్‌వైజర్లకు 11 నుంచి 24వ తేదీ వరకు 12 రోజుల పాటు స్థానిక ఎంవీటీసీలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను బుధవారం ఆయన ప్రారంభించారు. శిక్షణ తరగతులలో మైన్స్ చట్టాలను అనుసరించి తీసుకోవాల్సిన చర్యలు, గనుల్లో భద్రతా పరికరాల వినియోగం, భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీఏ జీఎం కే.వెంకటేశ్వర్లు, రామగుండం సేఫ్టీ జీఎం గుప్త, పీఓ నాగేశ్వరరావు, సేఫ్టీ అధికారి రాజశేఖర్, ఎస్ఓటు జీఎం సత్యనారాయణ, మేనేజర్ మల్లన్న, ఎస్ఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కిసాన్ మేళా నిర్వహణ డబ్బులు మాయం

- రెండేండ్ల కింద 'పెద్దపల్లి రైతు ఉత్పత్తి దారుల సంస్థ' ఆధ్వర్యంలో కార్యక్రమం
- ఇన్నాళ్లూ నిధులు రాలేదని సమాధానం దాటవేత
- డబ్బులు వచ్చినట్లు 'ఆర్టీఐ' ద్వారా బహిర్గతం
- ఖర్చులు చెల్లించాలంటున్న రైతులు

ఆర్‌టీఐ పత్రాన్ని చూపుతున్న సుధాకర్, రంగయ్య

పెద్దపల్లి, సెప్టెంబర్ 11: పెద్దపల్లిలో కిసాన్ మేళా నిర్వహణ డబ్బులు మాయం అయ్యాయి. గ్రామీణ ప్రాంత రైతులు లాభసాటి వ్యవసాయం చేసేలా ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా కృషి విజ్ఞాన కేంద్రాల ఆధ్వర్యంలో మేళాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే పెద్దపల్లి జిల్లాకు సంబంధించి రామగిరి ఖిల్లా కృషి వ్యవసాయ కేంద్రంలో నిర్వహిస్తుంటారు. అయితే రెండేండ్ల క్రితం కేవీకే శాస్త్రవేత్తల సూచనల మేరకు 'పెద్దపల్లి రైతు ఉత్పత్తి దారుల సంస్థ' ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలంలోని పెర్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమం నిర్వహించి దాదాపుగా రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ నిర్వహణ ఖర్చులు రాకపోవడంతో పెద్దపల్లి రైతు ఉత్పత్తి దారుల సంస్థ సభ్యులు తరచూ కేవీకేకు వెళ్లి డబ్బుల గురించి ఆరా తీయడం, డబ్బులు ఇంకా రాలేదని వారు చెబుతుడడంతో తిరుగు ముఖం పడుతున్నారు. అనుమానం వచ్చి 2023 ఫిబ్రవరి 15న హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీకి వెళ్లి ఆరా తీశారు. ఆర్టీఐ పెట్టగా, అసలు నిజం బయటపడింది. కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఇప్పటికే డబ్బులు విడుదలయ్యాయని చెప్పడంతో తెల్లమొఖం వేశారు. ఈ విషయమై కేవీకే కో-ఆర్డినేటర్ శ్రీనివాస్‌ను అడగగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని రైతు ఉత్పత్తి దారుల సంస్థ సభ్యులు సుధాకర్, రంగయ్య ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.లక్ష విడుదలయ్యాయని తెలుస్తుండగా, డబ్బులను కేవీకే నుంచి ఎలాగైనా ఇప్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై కేవీకే కో-ఆర్డినేటర్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా, నిధులు విడుదలైన మాట వాస్తవమేనని, కానీ ఆ డబ్బులను యూనివర్సిటీలో ఫర్నిచర్ కొనుగోలుకు వినియోగించినట్లు తెలిపారు.

పీహెచ్‌సీలో వైద్య సేవలు మెరుగుపర్చాలి

కమాన్‌పూర్, సెప్టెంబర్ 11: కమాన్‌పూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సక్రమంగా వైద్య సేవలు అందించాలని కోరుతూ అఖిల పక్షం ఆధ్వర్యంలో మండల ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డికి బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కమాన్‌పూర్ పీహెచ్‌సీలో వైద్యులు అందుబాటులో ఉంటూ 24 గంటలు వైద్య సేవలు అందించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల పెద్ద ఎత్తున అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో అఖిల పక్షం నాయకులు మచ్చగిరి రాము, నల్లవెల్లి శంకర్, గుర్రం లక్ష్మిమల్లు, జంగపెల్లి అజయ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, ఈర్ల భూమయ్య, కొంతం శ్రీనివాస్, తోట రాజ్‌కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పెద్దపల్లి జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ బుధవార సందర్శించారు. కమాన్‌పూర్ మండల అఖిల పక్షం నాయకులు మండల ప్రత్యేకాధికారికి పీహెచ్‌సీలో వైద్య సేవలకు సంబధించిన సమస్యలపై వినతి పత్రం అందజేయగా ఆయన జిల్లా వైద్యాధికారికి ఇక్కడి సమస్యను వివరించారు. ఈ నేపథ్యంలో కమాన్‌పూర్ పీహెచ్‌సీని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారికి అఖిల పక్షం నాయకులు కమాన్‌పూర్ పీహెచ్‌సీలో నెలకున్న సమస్యలను వెల్లడించారు. ఈ మేరకు త్వరితగతిన సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఓదెల మల్లన్నకు పూజలు

ఓదెల, సెప్టెంబర్ 11: ఓదెల మల్లికార్జున స్వామి ఆలయాన్ని సినీ నటుడు, ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి తన మిత్ర బృందంతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఇన్‌చార్జి ఈవో సుధాకర్ వారికి స్వాగతం పలికి సన్మానించారు. ఆయన వెంట ప్రముఖ ఆర్టిస్ట్ భాస్కర్ల వాసు, స్థానికులు ఉన్నారు.

నేడు ఖనిలో సదరమ్ క్యాంపు

కోల్‌సిటీ, సెప్టెంబర్ 11: గోదావరిఖని ప్రభుత్వ దవాఖానలో గురువారం సదరం క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు రామగుండం మేయర్ అనిల్ కుమార్ తెలిపారు. ఈ క్యాంపులో లోకో మోటార్ (ఓహెచ్), మానసిక వికలాంగులకు పరీక్షలు చేసి, ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారని తెలిపారు. ఇది వరకే స్లాట్ బుక్ చేసుకున్న 80 మందికి గురువారం గోదావరిఖని దవాఖానలో పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

రుణాలను వినియోగించుకోవాలి

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 11: మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న బ్యాంకు లింకేజీ రుణాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మహిళా సంఘాల సమాఖ్య సీసీ తాడిచెట్టి రజిత సూచించారు. బ్రాహ్మణపల్లిలో స్థానిక మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీవోలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

రిటైర్డ్ కార్మికుల వినతి

గోదావరిఖని, సెప్టెంబర్ 11: సింగరేణి రిటైర్డ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత పెన్షన్ అసోసియేషన్ నాయకులు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యను బుధవారం ఆమె నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.తమ సమస్యలకేంద్ర బొగ్గు శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. పెన్షన్ అసోసియేషన్ హైదరాబాద్ కన్వీనర్ దండంరాజు రాచందర్‌రావు, పెన్షన్‌దారులు దామోదర్, మాధవరావు, సాంబయ్య, సత్యనారాయణ, దామోదర్, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్లు, కొమురయ్య ఉన్నారు.

జూలపల్లి కరకట్టపై నడక నరకమే

బురదలోంచి నడుస్తున్న రైతులు

కమాన్‌పూర్, సెప్టెంబర్ 11 : కొద్ది రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలతో జూలపల్లి పెద్ద చెరువు కరకట్ట బురదమయంగా మారింది. ఈ చెరువు కింద పంటలు సాగు చేస్తున్న ఆయకట్టు రైతులు, కూలీలు తమ పొలాలకు వెళ్లాలంటే ఈ కరకట్టపై నుంచే వెళ్లి రావాల్సి ఉంటుంది. చెరువు కట్ట దారి బురదమయంగా మారి దిగబాటుగా తయారైంది. ఇందులో నుంచి కాలినడకన నడవడం కూడా కష్టతరంగా మారింది. ఎరువుల బస్తాలు తీసుకెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతులు, కూలీలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు కట్టపై దారిని బాగు చేయాలని కోరుతున్నారు. సింగరేణి ప్రభావిత గ్రామమైన జూలపల్లి చెరువు కట్ట దారిని బాగు చేసేందుకు సింగరేణి యాజమాన్యమైనా ముందుకు రావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

భూ కేటాయింపులు పకడ్బందీగా నిర్వహించాలి

మంథని/రామగిరి, సెప్టెంబర్ 11: పట్టణంలో చేపట్టే అభివృద్ధి పనులకు అవసరమైన భూకేటాయింపులు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ భూములను సంస్థల ఆదనపు కలెక్టర్ జే.అరుణశ్రీలతో కలిసి కలెక్టర్ బుధవారం పరిశీలించారు. కాటారం క్రాస్ రోడ్ వద్ద గల పాత డంప్ యార్డ్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ భూమి లెవెలింగ్ పనులు చేపట్టాలని సూచించారు. అంబేద్కర్ కాలనీలోని బర్రెకుంట చెరువు పరిశీలించిన కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మల్లెపల్లి డిగ్రీ కళాశాల సమీపంలోని ఐదెకరాల ప్రభుత్వ స్థలం, చైతన్యపురి కాలనీలోని బాయ్స్ హై స్కూల్, గర్ల్స్ హైస్కూల్, వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న దేవాదాయ శాఖ పరిధిలోని ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. అంతకు ముందు రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం పేట గ్రామానికి సంబంధించి 708 ఎకరాల సింగరేణి భూసేకరణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో వీ హనుమా నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలి

మంథని, సెప్టెంబర్ 11: గణేష్ నిమజ్జన వేడుకలను భక్తులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ సూచించారు. స్థానిక గోదావరి తీరాన్ని మంథని ఆర్డీవో హనుమానాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్‌రెడ్డిలతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గణేశ్ నిమజ్జన, శోభయాత్ర, ట్రాఫిక్ రూట్ ఏర్పాట్లపై ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజయ్య, సీఐ రాజు, ఎస్ఐ రమేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లి కార్జునస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

సొసైటీ ఏర్పాటు చేయాలి

మంథని, సెప్టెంబర్ 11: గంగాపురిలో ప్రత్యేక గీత కార్మిక సహకార సొసైటీ ఏర్పాటు చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు తాటి సమ్మయ్య గౌడ్ కోరారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంథని గీత కార్మిక సొసైటీలో గడిచిన 15 సంవత్సరాలుగా వచ్చిన ఆదాయం, ఖర్చులు వివరాలు చెప్పడం లేదని అనేక అవకకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు.

పడేసిన బ్లూచిప్

సెన్సెక్స్ 398, నిఫ్టీ 122 పాయింట్ల పతనం

ముంబై, సెప్టెంబర్ 11: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టాలోకి జారుకున్నాయి. బ్లూచిప్ సంస్థల షేర్లు కుప్పకూలడంతో ప్రారంభంలో లాభపడిన సెన్సెక్స్ చివర్లో భారీగా నష్టపోయింది. అటు నిఫ్టీ తన 25 వేల మార్క్ దిగువకు పడిపోయింది. టాటా మోటర్స్, రిలయన్స్, ఎల్ అండ్‌టీ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు నష్టాలవైపు నడిపించాయి. ఇంట్రాడేలో 500 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 398.13 పాయింట్లు కోల్పోయి 81,523.16 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 122.65 పాయింట్లు కోల్పోయి 24,918.45 వద్ద ముగిసింది. 30 షేర్ల ఇండెక్స్‌లో టాటా మోటర్స్ అత్యధికంగా 6 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్, ఎల్‌అండ్‌టీ, ఎస్బీఐ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ కూడా నష్టపోయాయి. కానీ, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌యూఎల్, బజాజ్ ఫిన్‌సర్వ్‌లు మాత్రం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 70 డాలర్ దిగువకు పడిపోయినప్పటికీ ఆసియా మార్కెట్లలో కరెక్షన్ జరిగిందని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. చైనా ఆర్థిక వ్యవస్థ మందగిస్తున్నదన్న వార్తలు మార్కెట్ సెంటిమెంట్‌ను నిరాశపరిచిందన్నారు. రంగాలవారీగా ఆయిల్ అండ్ గ్యాస్ 2.25 శాతం, మెటల్ 1.35 శాతం, యుటిలిటీ 1.29 శాతం, ఆటో 1.17 శాతం, కమోడిటీస్ 1.14 శాతం, టెలికం రంగ షేర్లు కుదేలయ్యాయి.

వాణిజ్య

మేకిన్ తెలంగాణే లక్ష్యం

ఏఐని అందరికీ అందుబాటులోకి తేవాలి • రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్రాన్ని ఉత్పాదక రంగంలో అగ్రగామిలా నిలిపేలా 'మేకిన్ తెలంగాణ' భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పారిశ్రామిక రంగానికి పిలుపునిచ్చారు. దేశీయ మార్కెట్‌లో తెలంగాణ ఉత్పత్తులకు ఆదరణ ఉండేలా నాణ్యతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా (క్యూసీఎఫ్ఐ) హైదరాబాద్ చాప్టర్ 38వ వార్షిక సదస్సును బేగంపేటలోని ఓ హోటల్‌లో ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. పరిమాణంపైనే కాకుండా నాణ్యతకు ప్రాధాన్యతనిస్తే దేశమంతా మనవైపు చూస్తుందన్నారు. ఇక ఉద్యోగుల సృజనాత్మకతను వెలికి తీసి ఆయా రంగాల్లో ఉత్పాదకతను పెంచేందుకు క్వాలిటీ ఫోరం చేస్తున్న కృషిని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. 'క్యాంపస్ టు కార్పొరేట్' అనే మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించడం ప్రశంసనీయమని కొనియాడారు. క్వాలిటీ సర్కిల్ శిక్షణ కార్యక్రమాలకు సహకరించిన ఈసీఐఎల్, ఎన్ఎండీసీ, ఆర్టీసీ, థర్మోపాడ్స్, థర్మోకేబుల్స్, ఉషా ఇంటర్నేషనల్, టాటా గ్రూప్, రేణుకా ప్లాస్టిక్, తోషిబా, రామ్‌కో, కెసీపీ సిమెంట్స్, హెఏఎల్, మిథాని, బీఈఎల్ సంస్థలకు ఈ సందర్భంగా మంత్రి ప్రోత్సాహకాలు అందజేశారు.

క్యూసీఎఫ్ఐ సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

కృత్రిమ మేధను ప్రోత్సహిస్తాం

కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా ఏఐ)ను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం తన వంతు కృషి చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రోజువారీ కార్యక్రమాల్లోనూ ఏఐ భాగమైపోయిందని, దీనిని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తగిన విధానాలతో ముందుకుపోతోందని చెప్పారు. ఇందులో భాగంగానే విద్యార్థుల భవిష్యత్ అవసరాలు తీర్చేలా స్కిల్డ్ వర్కిటీల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఏఐ వినియోగంపై ఉద్యోగులు, కార్మికులు, పరిశ్రమ ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఫోరం జాతీయ చైర్మన్ శ్యామ్ మోహన్, హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ బాలకృష్ణరావులు కూడా మాట్లాడారు.

2 రోజుల్లో 1,000 అప్

మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: బంగారం మళ్లీ ప్రియమవుతున్నది. ప్రస్తుత పండుగ సీజన్‌కావడంతో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. దీంతో గడిచిన రెండు రోజుల్లో పుత్తడి ధర రూ.1,000 ఎగబాకింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం ధర మరో రూ.500 పెరిగి రూ.74,600 పలికింది. అంతకుముందు ఈ ధర రూ.74,100గా ఉన్నది. బంగారంతోపాటు వెండి కూడా పరుగులు పెట్టింది. పారిశ్రామికవర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ ఉండటంతో కిలో వెండి రూ.500 అధికమై రూ.85 వేలకు చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లో 22 క్యారెట్ తులం పుత్తడి ధర రూ.380 అధికమై రూ.67,150కి చేరుకోగా, 24 క్యారెట్ ధర రూ.410 ఎగబాకి రూ.73,250కి చేరుకున్నది. అలాగే కిలో వెండి రూ.500 ఎగబాకి రూ.91,500 పలికింది. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ ధర 2,550.90 డాలర్లు పలుకగా, వెండి 29.11 డాలర్లకు చేరుకున్నది.

DVV
BOX OFFICE
SHIVATHANDAVAME
3వ వారం
సరిపోదా శనివారం
సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మీ & ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30PM
SVC సందీప ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
త్రిసాయిరామ - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,10.00
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.15
PRASAD ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.45,11.15,2.25,4.35 7.05,7.35,10.25,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 12.00,3.35,7.10,10.45
PVR సెంట్రలియా మాల్ - పంజాగుట్ట 9.10,1.10,3.50,7.25,11.00
PVR ఇనిఆర్బిట్ మాల్ - మాదాపూర్ 10.00,1.05,4.15,7.25 10.30,11.00PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 11.15,12.15,3.50,6.25 ,7.25,10.00,11.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 9.10,12.45,4.00,4.45, 7.25,10.30,11.00PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 9.25,1.05,3.40,7.15, 10.15,10.50PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 11.40,1.05,4.15,7.25, 10.30,11.00PM
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 9.25,1.15,4.05,7.40,11.15
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 9.40,1.15,4.05,7.20,10.55
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 9.40,1.55,3.45,7.20,11.55
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 9.15,12.35,4.05,7.35,11.05
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 9.15,12.35,4.05,7.35,10.50
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 9.15,10.00,12.35,4.05,7.35
INOX సంత్రామాల్ - అత్తాపూర్ 9.15,12.35,4.05,7.35,11.05
Cinepolis సుధ - శాలిబండ 9.30,12.50,4.20,7.50,11.20
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.15 2.50,6.25,10.00,7.15,10.50
INOX జి.ఎస్.ఎమ్ - మలీనాగూడ 10.45,11.55,3.30,6.00 ,7.00,9.30,10.40PM
INOX ఎం.పి.మాల్-కాచిగూడ 10.45,2.20,6.00,9.30,10.20
INOX పత్వనెక్లెస్ మాల్ - కవాడిగూడ 10.55,11.55,3.30,6.00 ,7.00,9.40,10.40PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.45,2.20,6.00,7.00,9.30
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 9.30,12.40,4.00,7.30,11.00
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.00,12.40,4.30,7.15,11.00
మీరజ్ సినిమాస్ - చందానగర్ 9.30,12.40,4.00,7.30,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,2.30,6.30,10.15
లక్ష్మీనరసింహా - మియాపూర్ 11.30,3.00,6.30,10.00
ఎఎంఆర్ - మూలాలి 10.15,12.15,1.30,3.30,4.45 6.45,8.00,10.00,11.15
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 9.00,12.30,4.00,7.15,10.30
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 10.00,12.30,7.00PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.00,1.15,4.30,7.30,10.45
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.05,1.10,4.25,7.40,10.40
ASIAN సిటీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,1.40,4.00,7.25,10.50
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.15,1.35,4.00,7.20,10.50
జి.పి.ఆర్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.20,1.40,4.15,7.35,10.50
ASIAN సిటీప్లాజా ఎ/సి - కొంపల్లి 10.05,12.45,4.00,7.15,10.30
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 9.35,11.35,1.10,4.00, 6.45,7.00,10.25
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 9.45,12.55,4.15,7.30,10.50
MAHESH విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 12.15,3.45,7.15,10.45
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 12.30,3.50,7.20,10.05
ASIAN శివసంగ - దిల్‌సుఖ్‌నగర్ 10.50,2.15,6.00,9.30
సిటీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.30,4.00,7.20,10.50
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.00,12.00,1.15,4.35 7.40,7.55,10.40,11.15
షా కాంప్లెక్స్ - చింతల్ 11.00,2.30,6.00,9.30
జెపి ఎ/సి - చందానగర్ 9.45,1.20,4.30,7.30,10.45
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.30,6.00,9.30
ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45
రంగ 70 ఎ